ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 16.03.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఈరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు.

2. రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలను ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించింది.

3. శాసనసభ సమావేశాల పనిదినాలను పెంచాలని బిఆర్ఎస్ శాసన సభ పక్ష ఉప నేత హరీష్ రావు డిమాండ్ చేశారు.

4. ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రతిష్టాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపికయ్యారు.

గవర్నర్ ప్రసంగం

రాష్ట్రంలోని ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందించేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించామని, రాష్ట్ర తలసరి ఆదాయం 4.18లక్షల

రూపాయలకు చేరిందని ప్రకటించారు. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందన్నారు. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నామని తెలిపారు. జీహెచ్ఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించామని, హైడ్రా ద్వారా 60వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వం కాపాడిందని తెలియజేశారు. 23వ బయో ఆసియా సదస్సు ద్వారా 1700 కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించామని, జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారిందని గవర్నర్ పేర్కొన్నారు.

బైట్ గవర్నర్

డెస్క్

వాకిటి శ్రీహరి

తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేసిన ప్రసంగం రాష్ట్ర అభివృద్ధికి, ప్రభుత్వ సంకల్పానికి ప్రతిబింబమని పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కొనియాడారు. ఈ రోజు శాసనసభ వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, సమగ్ర అభివృద్ధి, పారదర్శక పాలనే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. గవర్నర్ ప్రసంగంలో రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి వంటి కీలక అంశాలకు ప్రాధాన్యత లభించిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని అన్నారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిలా నిలుస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

డెస్క్

బడ్జెట్ సమావేశాలు

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ సమావేశాలను ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. రేపు, ఎల్లుండి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, ముఖ్యమంత్రి సమాధానం ఉంటుంది. మార్చి 19న ఉగాది పండుగ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ఇస్తారు. మార్చి 20వ తేదీన ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. మార్చి 23 నుండి వివిధ శాఖల పద్దులపై చర్చలు ప్రారంభమవుతాయి. మార్చి 30వ తేదీన బడ్జెట్ ఆమోదం పొందిన అనంతరం సభ నిరవధికంగా వాయిదా వేసే అవకాశం ఉంది.

డెస్క్

బీఆర్ఎస్

తెలంగాణ శాసనసభ సమావేశాల పనిదినాలను పెంచాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ రోజు శాసనసభ ప్రాంగణంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు విలేకరులతో మాట్లాడారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ - బీఏసీ సమావేశంలో తాము లేవనెత్తిన అంశాలను ఆయన వివరించారు. ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకు సభను నిర్వహిస్తామని తెలిపిందని, అయితే అందులో ఆదివారాలు, పండుగ సెలవులు పోగా మిగిలే పనిదినాలు తక్కువగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

డెస్క్

కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ రోజు శాసనమండలి సమావేశ మందిరంలో కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో, సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు,

శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు హాజరయ్యారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సభ్యులకు దిశా నిర్దేశం చేశారు.

డెస్క్

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనుందని సంస్థ ప్రజా సంబంధాల అధికారి తెలియజేశారు. ఈ నెల 17, 18 తేదీల్లో పండుగ ముందు రద్దీ, 23వ తేదీన తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనా వేసి, ఆ రోజుల్లో అవసరమైన మేరకు అదనపు బస్సులు అందుబాటులో ఉంచనున్నారు.

డెస్క్

నందిని సిధారెడ్డి

ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డిని ప్రతిష్టాత్మక కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. ఆయన రచించిన **'అనిమేష'** కవితా సంపుటికి గాను ఈ పురస్కారాన్ని ప్రకటించారు. కరోనా విపత్తు కాలంలో సమాజం ఎదుర్కొన్న పరిస్థితులు, మానవీయ సంబంధాలు, సామాజిక పరిణామాలను ఇతివృత్తంగా చేసుకుని ఆయన ఈ కవితా సంపుటిని రచించారు. నందిని సిధారెడ్డి తెలంగాణ సాహిత్య రంగానికి విశేష సేవలందించారు.

డెస్క్

మంత్రి జూపల్లి అభినందనలు

ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించడం పట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు.

డెస్క్

కేటీఆర్ - సిధారెడ్డి

రచయిత నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించడం పట్ల బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.తారకరామారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ అత్యున్నత పురస్కారం దక్కడం యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ఆయన కొనియాడారు.

డెస్క్

డీకే అరుణ

ప్రపంచ యుద్ధాల ప్రభావం దేశ ప్రజలపై పడకుండా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. ఈ రోజు ఆమె ఆకాశవాణితో .....

Byte: ఎంపీ డీకే అరుణ

పీటీసీ – మహబూబ్ నగర్

లోక్ అదాలత్

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి వి.రజిని అన్నారు. ఈరోజు ఆమె ఆకాశవాణితో మాటాడుతూ..

బైట్ : వీ.రజిని,న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి

పీటీసీ - వనపర్తి

డిప్లొమా కోర్సు

వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ టెక్నాలజీలో మూడేళ్ల డిప్లొమా కోర్సు లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు..

పీటీసీ - నల్లగొండ

వాతావరణం

రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రోజు, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

పీఎస్

రేణుక చౌదరి

ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో భారతదేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. ఎల్ పి జి సిలిండర్ పై కేంద్ర ప్రభుత్వం మూడు నెలల్లో 300 రూపాయలు పెంచిందని ఆమె ఆరోపించారు. ఖమ్మం జిల్లా డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రేణుక చౌదరి మాట్లాడుతూ.. రేపు జరగబోయే పార్లమెంట్ సమావేశంలో ఇదే విషయంపై మాట్లాడబోతున్నానని తెలిపారు.

పీటీసీ - ఖమ్మం

నిర్మల్ జిల్లా

దేశాభివృద్ధికి జన గణన అత్యంత కీలకమని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అన్నారు. భారత జనాభా గణన - 2027 సంబందించి జిల్లా కేంద్రంలో ఈరోజు అధికారులకు శిక్షణ కార్యక్రమం

నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో జనగణన ప్రక్రియ కీలక భూమిక పోషిస్తుందని అన్నారు.

పిటిసి - నిర్మల్

నిజామాబాద్

నిజామాబాద్ జిల్లాలోని ప్రతి మండలంలో ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి సందర్శనలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. అధికారులంతా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సూచించారు.

పీటీసీ - కామారెడ్డి/నిజామాబాద్

ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక - సిరిసిల్ల

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.

రాజన్న సిరిసిల్ల - పిటిసి

యాదాద్రి భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆలేరు, రాజాపేట మండలాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, నర్సరీలను ఈ రోజు తనిఖీ చేశారు.

యాదాద్రి భువనగిరి - పీటీసీ